21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ

విశాలాంధ్ర-గుంటూరు : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీన గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై సాయంత్రం 6 గంటలకు సభ నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఎస్ఎం సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ మైలవరపు లలిత కుమారి అధ్యక్షతన జరిగే సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొంటారని, సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావు, పద్య కవి ఈఊరి వెంకటరెడ్డిలకు ఆత్మీయ సత్కారం జరుగుతుందని చెప్పారు. తెలుగు భాషాభిమానులు, సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి : నులకపేటలోని శివ కేశవ నగర్లోని చైతన్య తపోవన్ రజతోత్స వాల సందర్భంగా మహాశివరాత్రిని పురస్కరించుకుని ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. బీపీ, షుగర్తో పాటు ఎముకల అరుగుదల పరీక్షలు నిర్వహిం చారు. 3046 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందు లు పంపిణీచేశారు. డాక్టర్ వావిలాల రజనీకాంత్ శర్మ పర్యవేక్షణలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీమాతా శివానంద సరస్వతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ, వంశీకృష్ణ, మణికుమార్, సందీప్, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు వర్గాలపై ప్రాంతీయ పార్టీల కపట ప్రేమ

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పట్ల కపటప్రేమను ఒలకబోస్తున్నాయని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ దుయ్యబట్టారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డులో జోరుగా సాగిన యాత్రలో ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ కరపత్రాలను పంచిన జక్కా శ్రీనివాస్ కాంగ్రెస్‌కు పూర్వవైభవం పట్ల విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు ఆర్ఎస్ఎస్ నియంతృత మతోన్మాద బీజేపీకు ప్రత్యేక మద్దతునిస్తూ బడుగు, బలహీన వర్గాల నైతికతను పణ్ణంగా పెడుతున్నాయని ఆయన విమర్శించారు. ఇందుకు ఏ ఒక్క పార్టీ అతీతంకాదని, కాంగ్రెస్‌తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి ముడిపడి ఉందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుభిక్ష పాలన కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబశివరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, పట్టణ మైనారిటీ సెల్ గౌస్, యువజన కాంగ్రెస్ ఫణి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంఎస్ఎస్‌కు 35 మెడల్స్

విశాలాంధ్ర-గుంటూ రు వైద్యం : ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు హరియాన రాష్ట్రంలోని కురుక్షేత్ర మైదానంలో జరిగిన '4వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2023 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఏపీ ఎంఎస్ఎస్)కు మొత్తం 35 మెడల్స్ వచ్చినట్లు ఏపీ ఎంఎస్ఎస్ ప్రెసిడెంట్ షేక్ లాల్‌వజీర్ శనివారం తెలిపారు. మౌనిక శాస్త్రి (35ప్లస్)హైజంప్‌లో గోల్డ్‌మెడల్, షకీలా బేగం (40ప్లస్) హైజం ప్‌లో గోల్డ్‌మెడల్, 100 మీటర్స్ హడిల్స్, షేక్ నజీర్ (60ప్లస్)100 మీటర్స్ హడిల్స్, డి. దేవులు, డాక్టర్ ఎలమాజి, ఎంపీ లలిత, వరలక్ష్మీ, విజయ, రాజ్యలక్ష్మీ జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రెటరీ రామ్ ఫల్గుణ శర్మ, వజీర్ చేతుల మీదుగా పత్రాలను అందుకున్నారు.

అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనక దుర్గమ్మకు గుంటూరు స్తంబాలగరువుకు చెందిన తల్లీకూతుళ్లు చలువాది శేషరత్నం, దేవరపల్లి పుష్పలతలు అమ్మవారికి శనివారం అలంకరణ నిమిత్తం వెండి కిరీటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు దాతల కుటుంబ సభ్యులకు ప్రసాదాలను అందజేశారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయం

విశాలాంధ్ర-పెద కాకాని : మండల కేంద్రమైన పెద కాకానిలోని శివాల యంలో శనివారం శివరాత్రి సందర్భంగా భక్తులతో శివ నామస్మరణతో మారుమోగింది. తెల్లవా రుజాము నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దాతలు భక్తులకు ఉచిత ప్రసాదం అన్నదానం మజ్జిగ చిన్న పిల్లలకు పాలు అందించారు.

రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన..

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగు తుందని... ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బొల్లెద్దుల సుశీలరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా, అనపర్తిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడాన్ని ఖండిస్తూ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం లాడ్జి సెంటర్, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు గుడిమెట్ల దయారత్నం మాట్లాడుతూ మూడున్నరేళ్ల నుండి రాష్ట్రంలో అడుగ డుగునా రాజ్యాంగ ఉల్లంఘన, చట్టాల ధిక్కరణ జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించకుండా పోలీసుల చేత అడ్డం కులు సృష్టిస్తున్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసుల చేత శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు దాసరి రమణ మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు పభుత్వం ఎన్ని ఆటంకాలు పెట్టిన తొక్కుకుంటూ ముందుకు పోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యనమల ప్రకాష్, గూదూరి నిరంజన్, యర్రంశెట్టి గిరి, సాలిమిట్టి మార్క్, యర్రగుంట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహాశివరాత్రి సందర్భంగా శనివారం స్థానిక లాడ్జి సెంటర్ లోని బ్రహ్మంగారి వీధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉందూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున, శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని అఖండన్ని వెలిగించి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలజ్ఞానం బోధించి, సకల జనుల హితం కోరిన గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ దర్శిని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని సమాజంలో ఏ వింత జరిగినా కాలజ్ఞానంలో బ్రహ్మం గారు ఎప్పుడో చెప్పారని ప్రజలు చర్చించుకోవడం గమనించదగిన విషయమ న్నారు. పరమత సహనాన్ని, సర్వమానవ కల్యాణాన్ని ఆకాంక్షించి అనుసరింపజేసిన మహోన్నత ఆశయవాది పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని ఆయన కొనియాడారు. జీవితంలో ప్రతి ఒక్కరూ బ్రహ్మంగారి మతాన్ని సందర్శించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులకు అమరావతి రోడ్డులో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీ గట్టు శ్రీనివాసరావు, ఏర్రం బ్రాహ్మణ, రాంబాబు, గురు బ్రహ్మచారి, రావూరి శ్రీనివాసరావు, బాలసూర్యం ఓంకార చారి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి వైవీ రావు

విశాలాంధ్ర-గుంటూరు : నిజాయితీ, చిత్తశుద్ధి గల కార్మికవర్గ పక్షపాతి కామ్రేడ్ వైవీ రావు అని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ఒక ప్రకటనలో అన్నారు. నమ్మిన సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసం గల అరుదైన నాయకుడు వైవీ రావు అని కొనియాడారు. ఆయన మరణించారన్న వార్త అత్యంత విచారకరం, బాధాకరమన్నారు. కార్మిక, ఉద్యోగుల ఉద్యమం ప్రత్యేకించి ఏఐటీయూసీ ఒక నిబద్ధత గల నాయకుణ్ణి కోల్పోయిందని చెప్పారు. మూడు మాసాల క్రితం అలెప్పీలో జరిగిన ఏఐటీయూసీ జాతీయ మహాసభల సందర్భంగా, ఇటీవల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఇరువురం కలిశామని, ఆ సమావేశంలో ప్రధానోపన్యాసకుడుగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను బాగా ఎత్తిచూపారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికుల ప్రియతమ నేతగా, ప్రభుత్వోద్యోగుల ప్రతిష్టాత్మక జేఏసీకి ప్రధాన కార్యదర్శిగా అత్యంత అననుకూల పరిస్థితుల్లో సైతం నైపుణ్యంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే స్నేహశీలి అని అన్నారు. ఆయన మరణం పట్ల హృదయ పూర్వక సంతాపాన్ని, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైభవంగా శివరాత్రి మహోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి నులకపేటలో చైతన్యతపోవన్‌లో మాత శివా నంద సరస్వతి ఆధ్వ ర్యంలో మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. 65 అడుగుల ఎత్తులో శ్రీ చంద్రశేఖర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మంగళధ్వని, శాంతి పాట, బలిహరణం, రుద్రాభిషేకం, సామూహిక సహస్ర స్ఫటిక లింగార్చన, మధ్యాహ్నం శ్రీ లక్ష్మీ గణపతి సహస్ర మోదక హోమం, రుద్ర హోమం, ప్రథమ భక్తి సదస్సు అత్యంత వైభవంగా జరిగిందని మాత శివానంద సరస్వతి తెలిపారు. అనంతరం 2000 మంది భక్తులకు చీరలు అందచేశారు.

నేడు 'కండరాలు, నరాల వ్యాధులు'పై ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 11గంటలకు 'కండరాలు, నరాల సంబంధిత వ్యాధులు'పై ఆరోగ్య సభ జరుగుతుందని, ఈ సభకు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సీహెచ్ పవన్‌కుమార్ ప్రధాన వక్తగా విచ్చేసి నరాలు, కండరాలు సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించడం జరుగుతుందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిట్స్, పక్షవాతం, కళ్ళు తిరుగట, వణుకుడు జబ్బు, మతిమరుపు, బీపీ, షుగర్ తదితర ఆరోగ్య సమస్యలుపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ఆరోగ్యాభిలాషులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేచర్ ఇండెక్స్‌లో ఏపీ ఎస్ఆర్ఎం ప్రతిభ

దేశంలోని ప్రైవేటు వర్సిటీల్లో 3వ స్థానం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో పేరున్న నేచర్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో 45వ స్థానం లభించింది. ఇండియాలో పేరున్న పలు విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, ఎన్ఎస్ఐటీలు, జాతీయ పరిశోధనా సంస్థల నుంచి ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రాలను పరిగణనలోకి తీసుకుని నేచర్ ఇండెక్స్ తాజాగా ర్యాంకులను ప్రకటించింది. ఇందులో ఓవరాల్‌గా 45వ ర్యాంకును దక్కించుకున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రైవేటు యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 4.16 వాటాతో 3వ స్థానాన్ని దక్కించుకుంది. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ రంజిత్ థాపా(ఫిజిక్స్), డాక్టర్ షోజి, డాక్టర్ మహేశ్ రవ్వా(కెమిస్ట్రీ), డాక్టర్ అమిత్ చక్రవర్తి(ఫిజిక్స్), డాక్టర్ పంకజ్ భల్లా(ఫిజిక్స్), డాక్టర్ నిమై మిశ్రా(కెమిస్ట్రీ)లకు చెందిన 11 పరిశోధనా పత్రాలు ప్రపంచ ప్రాముఖ్యత సంతరించుకున్న జర్నల్స్ ప్రచురితం అయ్యాయి. ఈ పరిశోధనా పత్రాలన్నీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్, కెమికల్, ఎర్త్ సైన్స్‌లకు సంబంధించినవి. మొత్తం 82 జర్నల్స్‌ను క్రోడీకరించి అందులో విశిష్టమైన పరిశోధనా పత్రాలను ఎంపిక చేశారు. అమెరికా కేంద్రంగా వివిధ యూనివర్సిటీల పరిశోధనలు ప్రొఫెసర్ల పరిశోధనా పత్రాలు, వాటిలోని సైంటిఫిక్ విలువలను గుర్తించి ఏటా నేచర్ ఇండెక్స్ ర్యాంకులను కేటాయిస్తుంది. పలు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు ఈ ర్యాంకులను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఇండియాలోని ప్రైవేటు వర్సిటీల్లో 3వ స్థానం లభించడం విశేషం. ఇండియాలోని గుర్తింపు కలిగిన పలు యూనివర్సిటీలు, ఐఐటీలకు సైతం లభించని ఉత్తమ ర్యాంక్లు ఏపీ ఎస్ఆర్ఎంకు లభించడం అభినందనీయమని యూనివర్సిటీ ప్రొ-వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా పత్రాలను పంపిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లకు ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజకుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలని ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ కోరారు.

సుప్రీం కోర్టు ఏర్పాటు చేసే కమిటీతోనే న్యాయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆదానీ వ్యవ హారం ఇప్పుడు అంతర్జా తీయ స్థాయిలో అందరికీ బహిర్గతం అయినప్పుడు దీనిపై తూతూ మంత్రంగా విచారణ జరిపించారన్న అపప్రద రాకుండా చూసుకోవటానికి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగటమే ఉత్తమమని ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సీల్డ్ సూచనలు తీసుకోబోమని తామే కమిటీ వేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేయటాన్ని హర్షిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అవధానుల హరి మాట్లాడుతూ అమెరికాకి చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ ఆదాని షేర్ల వ్యవహారంపై చేసిన ఆరోపణలుపై పారదర్శకంగా విచారణ జరపాలని సుప్రీంకోర్టు కోరడం సమంజసమేనన్నారు. విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ వివాదాస్పద కార్పొరేట్ దిగ్గజం గౌతమ్ ఆదానీని రక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న అభిప్రాయం సామాన్యుల్లో కలిగిం చటంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కొండా శివరామిరెడ్డి, అధ్యాపకులు సుబ్బారెడ్డి, ఆర్వీ సింగరయ్య తదితరులు ఉన్నారు.

సగర సంఘం ప్రసాదాల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమ రాంబ సమేత మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి భారీగా ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరై ప్రసాదాల పంపిణీలు ప్రారంభించారు. అనంతరం మురుగుడు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన సగర సంఘం భక్తులకు భారీగా నాలుగు రకాల ప్రసాదాలు పులిహోర, దద్దోజనం, రవ్వ కేసర్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నాయకులు కర్నాటి శివ సత్యనారాయణ, జుట్టూ ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, కగ్గా శ్రీనివాసరావు, ముద్రబోయిన సుబ్బారావు, గండికోట అచ్చయ్య, రెడ్డి వీరరాఘవ, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలిక వివాహానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణ డఫ్పేట 5వ వార్డ్ చెందిన షేక్ బాషా అన్నయ్య మనవరాలు షేక్ అఫ్సానా నిరుపేద అమ్మాయి వివాహానికి పొన్నూరు అంజుమన్-ఏ-ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ తరపు నుంచి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్(మాము) మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ముస్లింల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నది పేర్కొన్నారు. ముస్లిం కమ్యూనిటీకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్(మాము), సెక్రటరీ మస్తాన్ (ఆర్మీ), షేక్ కరీ ముల్లా, ట్రెజరర్, అంజుమన్ కమిటీ డైరెక్టర్ పఠాన్ గఫూర్ ఖాన్, షేక్ హుస్సేన్, షేక్ సిలార్ భాష, సయ్యద్ జిలాని, నాగూర్ భాష, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం సేవలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ప్రతినిధులు సయుక్తంగా మహాశివరాత్రి పర్వదిన వేళ, పర్వతవర్ధనీ సమేత శ్రీ రామేశ్వరాలయంలో శనివారం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ఆత్మీయ అతిథిగా పాల్గొని నిర్వాహకులు, ఆధ్యాత్మిక, సామజిక సేవానిరతి ప్రశంసనీయం అని కొనియాడారు. భక్తులకు ఆయన అన్నప్రసాదాన్ని వడ్డించారు. తొలుత శ్రీ రామేశ్వరస్వామి సన్నిధా నంలో ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీవీ రమణకుమారి, ఆర్యవైశ్యప్రముఖుల ఎమ్మెల్యే శివకుమార్‌కు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, మానవ సంబంధాలతో ముడిపడిన సమాజంలో వివాహ శుభకార్యాలకు బంధు మిత్రులకు భోజనాలు పెడతామని, అలాంటిది పరమేశ్వరుని కల్యాణ వేళ భక్తులకు అన్న ప్రసాదం సమకూర్చే భాగ్యం తమ సంఘానికి లభించడం ఏంతో ఆనందదాయకమన్నారు. తాము చేపట్టే కార్యక్రమాలకు శాసనసభ్యులు శివకుమార్ భుజం తట్టి అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదన్నారు. అదేవిధంగా ఆలయ ఈఓ రమణకుమారి అందించిన సహకారిని ధన్యవాదాలు తెలిపారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాన్నం రెండు గంటల వరకు, వేలాది భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీచేయగా, ఆర్యవైశ్య అనుబంధ సంఘాలు మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి సేవాదళ్, ఆధ్యాత్మిక-సేవా కమిటీ సభ్యులు సహకరించారు. ఈ కార్యక్రమంలో మద్దాలి శేషాచలం, కటారి హరీష్, బూరెల దుర్గ, కొల్లా గురునాథ గుప్తా, ఆతుకూరి పూర్ణచంద్రరావు, మాలేపాటి హరిప్రసాద్, ఉప్పల వరదరాజులు, సుబ్రహ్మణ్యం, కొండవీటి లక్ష్మీ పద్మావతి, వంకదారు శివ సుధాకర్, మాలేపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వైవీ రావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : గుండెపోటుతో మరణించిన సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వైవీ రావు మృతదేహానికి విజయవాడ గొల్లపూడిలోని ఆయన నివాసంలో నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, గుంటూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్ తదితరులు

'ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైం దని అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నమిి లాం ఆవేదన వ్యక్తంచేశారు. టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణ లేకపోవడం దారుణ మని, అధికారం చేపట్టిన పార్టీలు మహిళల ఆత్మ రక్షణకు ఏమి చేశారంటే... సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొనడం దుర్మార్గమని దుయ్యబట్టారు. విశాఖలో బుధవారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబంతో ఫంక్షన్‌కు వెళుతున్న మహిళను గంజాయి బ్యాచ్ ఆ మహిళపై దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకుని దుస్తులను చింపి నానాయాగి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దబ్బే ప్రామాణికంగా గంజాయి వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. దీంతో యువత మత్తు పదార్థాలకు బానిసలై మానవ మృగాలుగా పేట్రేగి పోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న ఇటువంటి సంఘటనలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం వెనుక ఆంతర్యమేమిటో అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వెంకట రమణ, వి.విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు.

విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి బైపాస్ రోడ్డు నుంచి రేవేంద్రపాడు వరకు సుమారు రూ.15 కోట్ల నిధులతో రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయతలపెట్టిన పనులను వేగవంతం చేయాలని వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆర్కే శనివారం కోరారు. సుమారు రూ.5 కోట్ల నిధులతో పాత రోడ్డులో ఉన్న 33కేవీ, 11కేవీ, ఎల్‌టీ విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులను విద్యుత్ కార్మికులు, స్థానిక గ్రామస్థులతో కొబ్బరికాయలు కొట్టించి ఎమ్మెల్యే ఆర్కే ప్రారంభింపజేశారు. నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక గ్రామస్థులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-తాడికొండ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం పలు గ్రామాలలోని శివాలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. తాడికొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ కొండ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తుల సౌకర్యార్థం ఘాట్ రోడ్డు సౌకర్యాన్ని కల్పించారు. అలాగే లాం, పొన్నెకల్లు, నిడుముక్కల శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పొన్నూరు : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా వాసవి స్వర్ణ పురి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పాత పొన్నూరు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ పీఎస్‌టీలు, వనితా క్లబ్ పీఎస్‌టీలు సీహెచ్ నాగేంద్రరావు. సీహెచ్ ఎల్ఎన్ ప్రభాకర్ రావు, జయ సేను గుప్తా, ఆలపాటి వెంకటేశ్వర గుప్తా, ఆలపాటి శ్రీనివాస్, శ్రీదేవి, ఎల్. పద్మజ, ఎం.పద్మజ, శివరామకృష్ణ, భీమేశ్వరరావు, దత్తాత్రేయ, తాటికొండ శ్రీనివాస్ విచ్చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన మెడతాటి వెంకట సునీల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీఎంసీ

విశాలాంధ్ర-పామూరు : మహాశివరాత్రి సందర్భంగా దుత్తలూరు కొండపై వెలిసిన యున్న శ్రీ రామలింగేశ్వర స్వామిని మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామి రెడ్డిని మర్యాదపూర్వకంగా బొల్లా మాల్యాద్రి చౌదరి కలిశారు. కార్యక్రమంలో దనేంకుల బ్రహ్మయ్య, ఇర్రి కోటిరెడ్డి, కొలూరి ఖాజా రంతుల్లా పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

మార్మోగిన శివనామస్మరణ

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో మహాశివ రాత్రి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. దుర్గి, ధర్మవరం గ్రామాల బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున వేంచేసియున్న శ్రీబుగ్గమల్లేశ్వరస్వామి, దక్షిణ కాశీగా పేరొందిన తేరాల సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో శివనామ స్మరణ మారుమ్రోగింది. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దుర్గి శ్రీ లక్ష్మీ నరసింహా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహకులు మల్లె రామకృష్ణ దుర్గి శ్రీబుగ్గ మల్లేశ్వరస్వామి దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమానికి పెరుగు, కూలింగ్ వాటర్ అందజేశారు. మండలం నుంచి అమరావతి, దైద, కోటప్పకొండ, సత్రశాల, శ్రీశైలం, మన్నెపల్లి ఆలయాలకు భక్తులు తరలివెళ్లారు.

పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు పెద్దకూరపాడు కాసిపాడు, బలుసుపాడు, లింగంగుంట్ల, లగడపాడు, తమ్మవరం,

కంభంపాడు, కనిగండ్ల, పరస వివిధ గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకొని తాళ్లూరు కాశి అన్నపూర్ణ సమీప కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ భ్రమరాంబిక రామలింగేశ్వర స్వామి అవధూత అయోధ్య స్వామి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వివిధ దేవాలయాలలో తెల్లవారుజామున మహిళా భక్తులు పుణ్యస్థానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు నుదురుపాటి హనుమంతరావు శర్మ, శేషగిరి శర్మ, శ్రీనివాస్ ఆచార్యులు ఆధ్వర్యంలో భక్తులచే అభిషేకాలు, శనీశ్వరునికి నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి మాస శివరాత్రి శనీశ్వరుడు ఒకే రోజు రావటంతో భక్తులు శివ నామముతో హర హర మహాదేవ అంటూ దైవదర్శనము చేసుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. వివిధ దేవాలయాలలో సంస్కృతి కార్యక్రమాలు ఓం నమశ్శివాయ అంటూ భజన పలి విచ్చేసిన భక్తులకు తీర్ధప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్యూ పద్ధతిలో భక్తులు దశ స్వామి వారి దర్శనాలు చేసుకొని స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

విశాలాంధ్ర-మాచర్ల : మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరిం చుకొని పల్నాడు ప్రాంతంలోని శైవ క్షేత్రాలు శివనా మస్మరణంతో మార్మోగాయి. ఈ

ప్రాంతంలోనే దైద అమరలింగేశ్వర స్వామి, సత్రశాల భ్రమరాంబ మల్లికార్జున, తేరాల సిద్దేశ్వర స్వామి, రామప్ప దేవా లయం శివపార్వతులు, ఏలేశ్వరం శివాలయాలు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులతో కిటకిట లాడాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అర్చకులు స్వామి వారికి నవగ్రహ పూజ, ఏకాదశి రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని పలువురు అర్చకులు మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి ఇలాంటి మహాశివరాత్రి శనివారం రోజున రావడం జరుగుతుందని, ఈ రోజు ఎంతో విశిష్టతను కలిగిన రోజు అని అన్నారు. ఈ పర్వదినాన శివపార్వ తులను దర్శించుకుంటే ఎంతో పుణ్యం దక్కుతుందన్నారు. ఆలయ ప్రాంగ ణాలలో స్వామివారిని నంది వాహనంపై ఊరేగింపుతోపాటు, రాత్రి పూట వేదమంత్రాల నడుమ జరిగిన శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఎండోమెంట్ అధికారులతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీల ఆధ్వ ర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన కోలాటం, హరికథల వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, ఎలక్ట్రికల్ ప్రభలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎండోమెంట్ అధికారులు ఏర్పాట్లు చేయగా, ప్రయాణికులను సురక్షితంగా ఆలయాలకు చేర్చేలా డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏలేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పర్యాటక శాఖకు రూ.3.12 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏలేశ్వరస్వామి ఆలయానికి అనుపు నుంచి పర్యాటక లాంచీల్లో శనివారం భక్తులు పెద్దఎత్తున తరలివెళ్లారు. అర్చకులు శ్రీ పాద సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి 12 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఏలేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో మాచర్ల రూరల్ సీఐ షేక్ సమీఉల్లా పర్యవేక్షణలో విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అనుపు వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా లాంచీలలో తరలివెళ్లడంతో ఏపీ పర్యాటక శాఖకు రూ.3.12 లక్షల ఆదాయం సమకూరింది. అలాగే విజయపురిసౌత్‌లోని లాంచీ స్టేషన్ వద్ద శివాలయంలో అర్చకులు జూనూతల నరసింహమూర్తి, ప్రశాంత్ శర్మ, శ్రీ గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త సాంబయ్య, ఆలయ ప్రధాన అర్చకులు రామ్మోహన్ శర్మ, భైరవునిపాడులోని కాలభైరవేశ్వర ఆలయంలో బోయా ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీకుమారి, నాగేంద్ర స్వామి ఆలయంలో సైదయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శింగరాయకొండ: ఉపాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూల గుంట పాడులోని దేవిసీ ఫుడ్ ఫ్యాక్టరీలో కార్మికులకు వైద్యశిబిరం నిర్వహిం చారు. బీపీ, షుగర్, ఈసీజీ, ఊపిరితిత్తుల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో సుమారు 200మంది కార్మికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో వైద్యులు అనిల్‌కుమార్, కె.జ్యోత్స్న, జి.శ్రీనివాసులు, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ ప్రకాష్ చావ్లా, దేవిసీఫుడ్ జీఎం మోహన్‌బాబు, ఉపాస్ ఎజీఎం కృష్ణ, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన
కోటప్పకొండ

- స్వామివారిని దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు
- కోటప్పకొండకు చేరుకున్న వందలాది ప్రభలు

విశాలాంధ్ర-నరసరావుపేట : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా చేదుకో కోటయ్య అంటూ లక్షలాది మంది భక్తులు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకు న్నారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి వేలాది మంది భక్తులు స్వామి వారి దర్శించుకునేందుకు కొండపైకి చేరు కున్నారు. కోటప్పకొండ శివనామ స్మరణలతో మార్మో గింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జలవనుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, డొక్కా మాణిక్య వరప్రసాద్, ఆప్కో చైర్మన్ మురుగుడు హనుమంతరావు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఎస్పీ రవి శంకర్ రెడ్డి, బాపట్ల జిల్లా ఎస్పీ ముకుల్ జిందాల్, ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక కార్గ్, పలువురు న్యాయ మూర్తులు, కార్పొరేషన్‌ల చైర్మన్లు, ఉన్నతాధికారులు సతీసమేతంగా స్వామివారి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయం ఈవో వేమూరు గోపి, ఆలయ అర్చకులు అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రాలతో సత్కరించారు. త్రికోటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా దేవాలయంతో పాటు కొండ ప్రాంతం రంగురంగుల దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. నరసరావుపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కోటప్పకొండకు చేరుకున్న వందలాది చిన్న, పెద్ద విద్యుత్ ప్రభల కాంతులతో కొండ దిగువ ప్రాంతం దేదీప్యమానమైంది. నరసరావుపేట, చిలకలూరిపేటతోపాటు ఇతర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ఎడతెరిపి లేకుండా శనివారం ఉదయం నుంచి కోటప్ప కొండకు బస్సులను నడుపుతుంది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భక్తులకు సంబంధించిన ఏర్పాట్లను, క్యూలైన్లో ఇబ్బందులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కొండ దిగు ప్రాంతంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. శనివారం రాత్రికి సుమారు 20 లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని కలెక్టర్ శివ శంకర్ అన్నారు.

కళకళలాడిన సత్రశాల...

విశాలాంధ్ర-రెంటచింతల : శివరాత్రి సందర్భంగా పల్నాట పురాతన పుణ్యక్షేత్రం సత్రశాల శనివారం భక్తులతో ంది. వేరువ జామునే స్వామివారికి కృష్ణా జలాన్ని తీసుకొచ్చి జలాభిషేకం చేశారు. ఉదయం భక్తుల రాక మందకొడిగా సాగింది. మధ్యాహ్నానికి క్యూలైన్లు నిండాయి. వందలాది మంది మల్లన్నస్వామిని దర్శించుకొని సామూహిక అభిషేకాలు చేశారు. తులసి చెట్టు వద్ద, నంది విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిగాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట రామిరెడ్డి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంఎస్ఎన్ రాజు, ఎంపీపీ ఉచిత ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించారు. మంచికల్లు చిన్నారులు వేసిన కోలాటం యాత్రికులను విశేషంగా ఆకట్టుకుంది. రెంటచింతల వాసవి క్లబ్ సభ్యులు భక్తులను క్యూ లైన్లో పంపించటం, ప్రసాదం పంపిణీ తదితర సేవలు చేశారు. 20 అన్నదాన సత్రశాలలో వేలాది మందికి అన్నదానం జరిగింది. వేద విత్తన కంపెనీ యాజమాన్యం మంచినీటి సరఫరా చేసింది. రాత్రి మల్లయ్య-భ్రమరాంబ దేవతామూర్తులకు కళ్యాణం జరిగింది. మూడు విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేశారు. పాట కచేరీలు ఏర్పాటు చేయటంతో సత్రశాల హోరెత్తింది. పలువురు చిన్నారులు చిన్న ప్రభలు ఏర్పాటు చేశారు. ఎస్సై సమీర్ భాషా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ ప్రత్యేక చర్యలు తీసుకొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, ఈక రామిరెడ్డి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.

జీవీ ఆంజనేయులుకు అభినందనలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ టీడీపీ కాపు నాయకులకు ఇచ్చిన హామీ మేరకు ఈపూరు మండల టిడిపి అధ్యక్షులుగా తిరుమలశెట్టి బాలయ్యని మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు నియోజకవర్గంలోని కాపు నాయకులు వినుకొండ తెలుగు పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులును కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాదినేని ఆంజనేయులు, పత్తి పూర్ణచంద్ర రావు, రావుల మల్లేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, కాళింగ శ్రీనివాసరావు, ఎలిశెట్టి రంగయ్య, కూరాకుల శ్రీనివాసరావు, సింగల్ శెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

చీకటి జీవోలతో ఉద్యమాలు ఆపలేరు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : జీఓ 1ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలు ఆపలేరని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో శనివారం పురవీధుల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి రాజ్యాంగం అధినేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనపర్తిలో చంద్రబాబు నాయుడు సభను పోలీసులు అడ్డుకోవటం దుర్మార్గ చర్య అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈనాటి వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదంటూ చీకటి జీఓను ప్రవేశపెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టిన ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాంగోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, భాష, ఆంజనేయులు, శేఖ, ముంతాజు, సరిపొడి కుమారి, మక్కెన సాగర్, గుడిపూడి బాబురావు, గోగులపాటి కోటేశ్వరరావు, బండ్ల శివయ్య, వసంతరావు, కంచర్ల సుధాకర్, గంగినేని చిన్న, మద్దినేని సత్యం, గుంటుపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఆకలి దప్పికలు తీరుస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పార్టీలు

దశాబ్దాలుగా కొనసాగుతున్న సదాచారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అన్నం పరబ్రహ్మస్వరూప మంటారు. భక్తిభావంతో కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లే, తిరిగి వచ్చే యాత్రికులకు చిలకలూరిపేటలో వివిధ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు ఆకలి తీరుస్తున్నాయి. అత్యధిక మంది ప్రజలకు చిలకలూరిపేట మీదుగానే కోటప్పకొండకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. వారి ఆకలి బాధను తీర్చటానికి గతం నుంచి ఈ ప్రాంతం ముందంజలోనే ఉంటుంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న అన్నదాన, అల్పాహార, చలివేంద్రాలను వారి వారసులు నేటికీ కొనసాగిస్తుంటారు.

చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్, కేబీరోడ్డు, కళామందిర్ సెంటర్, నరసరావుపేట సెంటర్

అన్నదానం చేస్తున్న మంత్రి విడదల రజిని

అన్నదాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

కేంద్రాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అడ్డరోడ్డు సెంటర్లో మల్లెల సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదా

ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్

ప్రాంతాలలో అన్నదాన కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్ప కొండకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన, అల్పాహార మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో తేళ్ల సుబ్బారావు, దండా గోపి, పోట్రు పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అడ్డరోడ్డు సెంటర్ వద్ద అచ్చుకోలా విజయభాస్కర్, అబ్దుల్ ఖుమీర్, తేలప్రోలు రామ్మూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను కూడా పుల్లారావు ప్రారంభించారు. ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, ఆరా ఫౌండేషన్ అధినేత షేక్ మస్తాన్ ప్రారంభించారు. పట్టణంలోని కళ్యాణి సెంటర్లో అడ్డరోడ్డు వద్ద జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా ప్రారంభించారు. శ్రీ ద్వారకామాయి సద్గురు చాటబుల్ ట్రస్ట్ చైర్మన్ చల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వెళ్లే భక్తులకు 10 వేల మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్ల పాకెట్లు పంపిణీ చేశారు. శాలివాహన సంఘం, రజకజన సేవా సంఘం ఆధ్వర్యంలో కోటప్పకొండ యాత్రికులకు అల్పాహారం అందజేశారు. రోటరీక్లబ్ ఆఫ్ పండరీపురం, సీపీటీ సోల్జర్స్, ముదిరాజ్ యువసేన, రెడ్‌క్రాస్, శ్రీ మిత్రా సొసైటీ తదితర స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర- నరసరా వుపేట : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ తిరు నాళ్ళ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యలో జిల్లాలో సందర్శనీయ స్థలాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను శనివారం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లు సంయుక్తంగా ప్రారంభించి, తిలకించారు. అనంతరం డీఆర్‌డీఏ, మెప్మా, వ్యవసాయ అనుబంధ శాఖలు, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్‌లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సత్రశాలలో అపశ్రుతి

విశాలాంధ్ర-రెంటచింతల : శివరాత్రి సందర్భంగా సత్రశా లలో శనివారం రెండు ప్రమా దాలు జరిగి అపశ్రుతి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జెట్టిపాలెం భక్తులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు ప్రభను నిర్మిస్తున్న కార్మికుడు శ్యాంపై ప్రభ విరిగిపడింది. వెంటనే జెన్‌కో అంబులెన్స్‌లో మాచర్ల ప్రభుత వైద్య శాలకు తరలించారు. తుమ్మకోట భక్తులు మల్లయ్య స్వామి దర్శనానికి ట్రాక్టర్లో సుమారు 25 మంది వెళ్లుతున్నారు. పగర్లపాడు సమీపానికి రాగానే ట్రాక్టర్ హుక్కు ఊడింది. అందులో ప్రయాణిస్తున్న నన్నే, లాల్ కిందపడటంతో గాయాలైనాయి. వీరిని 108లో గురజాల ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సమీర్ బాషా తెలిపారు.

ఆర్జేడీపై దాడి హేయం

విశాలాంధ్ర-విను కొండ: ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ ఇన్చార్జి ఆర్జేడీగా పనిచేస్తున్న బి.ప్రతాపరెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని వినుకొండ నియోజకవర్గ ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘాల అసోసియేషన్ ప్రకటించింది. అనంతపురం జిల్లాలో ఓ అతిథి గృహంలో గురువారం ఆర్జేడీని కలిసేందుకు వెళ్లిన కొందరు దుండగులు ఆయనపై దాడిచేసి హతమార్చే ప్రయత్నం చేసిన విషయం విదితమే. ఈ దాడిలో గాయపడిన ఆర్జేడీకి రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలయాజమాన్యాలు ముక్తకంఠంతో ఖండించాయి. ఈ క్రమంలో వినుకొండ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి దాడిని తీవ్రంగా ఖండించారు. విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న సౌమ్యుడు, విద్యావంతుడైన డాక్టర్ ప్రతాప్రెడ్డిపై దాడి చేయటం సభ్యసమాజానికి సిగ్గుచేటని సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గీతమ్స్ విద్యాసంస్థల ఛైర్మన్ మాలపాటి కోటిరెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ వై.ఎల్. కిషోర్, గుడ్‌ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గోపు ఇన్నారెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ నారాయణ, విద్యావికాస్ డైరెక్టర్ బాలయ్య, నేతాజీ స్కూల్ డైరెక్టర్ పేరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందికి భోజనాల ఏర్పాటు

విశాలాంధ్ర-విను కొండ: గంగినేని ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవ శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో ఉండే రద్దీని గుర్తించి ఆర్టీసీ సిబ్బందికి ఆహారం, వాటర్ బాటిల్, టోపీలు, బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా గంగినేని రాఘవ మాట్లాడుతూ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీ సిబ్బందికి ఎటువంటి సహాయం అవసరమైన అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-విను కొండ : మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బొల్లా వెంకట కోటయ్య, సత్యవతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ దేవస్థానాలకు విచ్చేయు భక్తులకు పులిహోర, మంచినీళ్ళు అందించామని ఫౌండేషన్ అధ్యక్షులు బొల్లా రమేష్ బాబు అన్నారు. మున్ముందు కూడా మా పౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా శ్రీనివాసరావు, ముంద్రు చంద్రం, ప్రేమ్ నాథ్ ప్రకాష్, శివాయాదవ్, పప్పిరెడ్డి, బ్రహ్మం పాలడుగు, వినోద్, బొట్టు శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-వినుకొండ: మహాశివరాత్రి సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి అనుగ్రహాన్ని కోరుకుంటూ . . నిర్వాహకులు అధ్వర్యంలో ఘనంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. తొలుత కొండమెట్ల వద్దనున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద శివలింగానికి పూజలు నిర్వహించి వందలాదిమంది వెంటరాగా 'హర హర మహాదేవ.. ఓం నమశ్శివాయ నినాదాలతో, భజనలతో కొండ చుట్టూ ద్విచక్ర వాహనాలతో గిరి ప్రదక్షిణ ర్యాలీ ఘనంగా సాగింది. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా జెండా ఊపి ఈ 'గిరి ప్రదక్షిణ'ను ప్రారంభించారు. లోక క్షేమం పరమార్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అలాగే అనేక సమాజ హిత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని భాగవతుల రవికుమార్, గజవల్లి నాగ పవన్ కుమార్ తెలియజేశారు. పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం నరసింహస్వామి గుడి వద్ద ప్రసాదాలు అందజేశారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-పర్చూరు : దళిత, బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తూర్పు రాయలసీమ నియోజక వర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నీలం శామ్యూల్ మోజెస్ తెలిపారు. శనివారం పర్చూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వాదించాలని అభ్యర్థించారు. సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. అనంతరం అంబేద్కర్ నగర్, ఇందిరా కాలనీ, నెహ్రూనగర్‌లో ప్రచారం నిర్వహించారు. వీరివెంట బీఎస్పీ మండల అధ్యక్షులు గేరా స్వరాజ్‌కుమార్, గమ్మడి యేసురత్నం, గద్దె ఆనంద్, నలిగల కిషోర్, పూరిమిట్ల జాన్‌బాబు, యడ్లపల్లి శామ్యూల్ ఉన్నారు.

స్వామివారి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలో వేంచేసియున్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 15వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వైభవంగా జరి గింది. స్వామివారి పూజా కార్యక్ర మంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పాల్గొని పుష్పాభిషేకం చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మార్మోగిన శివనామస్మరణ

విశాలాంధ్ర-బల్లికురవ : మహాశివరాత్రి పర్వదినం పుష్కరించుకొని మండల పరిధిలోని నక్కబొక్కలపాడు, కొనిదేన, చెన్నుపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, ముక్తేశ్వరం తదితర గ్రామాలలో శివనామస్మరణతో మారుమోగింది. శంక దమరుకం నాద హర హర మహాదేవ నామస్మరణతో గ్రామ సీమలు పులకించిపోయాయి. ఉదయం నుంచి భక్తులు భారీగా శివాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వేద పండితులు వివిధ రకాలైన పత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకం,పంచామృత అభిషేకాలు నిర్వహించారు. దేవాలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండకు మండలం నుంచి భక్తులు భారీగా తరలి వెళ్లారు.

ఉగాదిలోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-బాపట్ల రూరల్ : జగనన్న కాలనీలలో అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేశాన స్థలాలలో లబ్ధిదారులు ఉగాదిలోపు గృహాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు పూర్తి చేయాలని తహశీల్దారు కవిత, మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్ అన్నారు. బాపట్ల పట్టణం మూలపాలెం జగనన్న కాలనీలలో గృహ నిర్మాణ పనులను అధికారులు, సిబ్బంది పరిశీలించి పలు సూచనలు చేశారు. గృహ నిర్మాణదారులకు కావాల్సిన వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయంతో పాటు, మేప్మా విభాగం నుంచి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నామని చెప్పారు. అర్హులైన పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

నేతాజీ సేవా సమితి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - చీరాల : నేతాజీ సేవా సమితి చేస్తున్న సేవలు అభినంద నీయమని చీరాల వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు అన్నారు. శనివారం నేతాజీ సేవాసమితి సేవా కార్యక్రమాలకి చీరాల వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ముందుగా పేరాల చిన్న రథం సెంటర్లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం పేదలకు,రిక్షా కార్మికులకు ఉచిత అల్పాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితిఅధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి, సత్యనారాయణ, హరి హరరావు, నాగేశ్వరరావు, నరేష్,అన్నంరాజు సుబ్బారావు,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరు దుర్మార్గం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనను పోలీసులు అడ్డుకో వడమేకాక వ్యవమరించిన తీరు దుర్మార్గంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు మేరకు సాయిబాబా ఆధ్వర్యంలో శనివారం స్థానిక రథం సెంటర్ వద్ద నుంచి పంచాయతీ కార్యాలయం వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. సాయిబాబా మాటాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా పోలీసులు రోడ్డుపై బైఠాయించి ప్రతిపక్ష నాయ కుడు ర్యాలీని అడ్డుకున్న ఘటన ఏపిలోనే జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను సిఎం జగన్ మోహన్‌రెడ్డి కాల రాస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబా నాయుడు పర్యటనకు నారా లోకేష్ పాద యాత్రకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే పోలీసుల్ని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ ఉల్లంఘునకు వైసిపి ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన ఆవేదన చెందారు. అధికారంలో ఉన్న నవైసిపి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని ఇలాంటి ఘటనల వల్ల టిడిపికి మరింతగా ప్రజాదరణ పెరుగుతుందని ఆయన చెప్పారు. టిడిపి నాయకులు కంభం సుధీర్, వేములపల్లి శివకుమార్, కొన్నిపాటి లోకానంద్, టి.శ్రీధర్, పి. పున్నారావు, వై. పాండురంగారావు, వి. వెంకటేశ్వరరావు, ఇంతియాజ్, దానియేలు, బి. ఏసు, భావన్నారాయణ, నాగేశ్వరరావు, ఎ. సునీల్ పాల్గొన్నారు.

భక్తులకు ఏ ఆటంకం లేకుండా పటిష్ట చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని శివాలయాల్లో భక్తులకు ఆటంకం లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి శివరాత్రి బందోబస్తు సందర్భంగా ప్రధానంగా ఉన్న గోవాడ, చిన్న గంజాం పుణ్యక్షేత్రాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో ఎక్కువ మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక భద్రత సిబ్బందిని నియమించామన్నారు. డీఎస్పీ స్థాయి అధికారులను పర్యవేక్షణతో మిగిలిన ఆలయాల్లో వాటి ప్రాధాన్యతను బట్టి సరిపడా సిబ్బందిని కేటాయిం చినట్లు తెలిపారు. భక్తులు ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు ప్రభల వద్ద, వ్యాపార సముదాయాల వద్ద దొంగతనాలు జరగకుండా సాధారణ దుస్తులలో పోలీస్ సిబ్బందిని ఎక్కువగా ఉపయోగించినట్లు తెలి పారు. మహిళలు చిన్నపిల్లల భద్రత కొరకు క్యూలైన్ల వద్ద మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన దేవాలయాల వద్ద అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి భక్తులకు తగు సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆలయాల వద్ద పోలీస్ సేవలను అన్నివేళల పొందవచ్చునని, అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని విలువైన ధనాన్ని, వస్తువుల్ని, మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలతో వచ్చే భక్తులు పిల్లలను వదిలి వెళ్లకూడదని, దూర ప్రాంతాలనుండి వచ్చి ఆలయాల వద్ద రాత్రులు బసచేసే భక్తులు జనాలు రద్దీగా వున్నా ప్రదేశాలలో వెలుతురు ఎక్కువగా వున్న ప్రదేశాలలో ఉండాలన్నారు. ఏదైనా అవసరం ఉంటే ఆలయాలకు సమీపంలో ఉన్న ఔట్ పోస్టు వద్ద సంప్రదించాలని కోరారు.

చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర - అద్దంకి : చంద్రబాబు అనపర్తి పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గమని, దేశంలో ఎక్కడాలేని ఆంక్షలు ఈరాష్ట్రంలోనే పెట్టడం జగన్‌రెడ్డి ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనమని తెదేపా నేతలు జగన్‌రెడ్డి నిరంకుశత్వ పాలనపై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనపర్తి పర్యట నను అడ్డుకున్నందుకు నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాల మేరకు శనివారం అద్దంకిలో తెదేపా నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు రోడ్డు షోలో జనప్రభం జనంతో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందన్నారు. చంద్రబాబు,లోకేష్ పర్యటనలతో తాడేపల్లి పునాదులు కదులుతున్నాయని, నిద్రలేని రాత్రులు గడుపుతున్నార న్నారు. అనపర్తి సభకు జిల్లా పోలీసుల నుంచి అనుమ తులు తీసుకున్నా అకారణంగా సభకు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. రాక్షసత్వం ప్రదర్శిస్తున్న జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకోవడం నిజంగా దిగజారుడు తనమని ఇకనైనా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తెలుగు మహిళా, యువత, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాలు సత్వరం పూర్తి చేయాలి

- జేసీ శ్రీనివాసులు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు గృహ నిర్మాణాలను అందజేస్తుందని, జగనన్న గృహాలను ఆయా కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేయాలని ఆదిశగా అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ డి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం చీరాల మండలంలోని పలు జగనన్న కాలనీ లేఔట్లను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గృహ నిర్మాణాలలో లక్ష్యాలను సకాలంలో సాధించే విధంగా అధికారులు అందరూ సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.గృహ నిర్మాణాలలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని,అధికారులు కాంట్రాక్టర్లను గృహనిర్మాణ లబ్ధిదారులను సమన్వయం చేస్తూ గృహాలను వేగవంతంగా నిర్మించాలని సూచనలు చేశారు.గృహ నిర్మాణాలకు సంబంధించి అన్ని వసతులను లబ్ధిదారులకు కల్పించాలని,రోడ్లు ఇసుక సిమెంటు నీటి కొరత వంటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు.కాలనీలలో లబ్ధిదారులు నివాసం ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని అన్నారు.జగనన్న కాలనీలో రోడ్ల నిర్మాణం సమస్య ఉందని పలువురు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం కేటాయించిన నిర్దిత గడవులోపే ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఆయన వెంట ఆర్డీవో సరోజినీ,తహసీల్దార్ ప్రభాకర్ రావు,హౌసింగ్ డిఈ,ఏఈ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాపట్లలో జోరుగా కోడిపందేలు

- వైసీపీ నాయకుడి జాతి పుంజుల పెంపకం కేంద్రం
- కత్తులు దూసిన కోళ్లు
- రెండు రోజులుగా యథేచ్ఛగా కోడిపందేలు
- ఇతర జిల్లాల నుంచి భారీగా వచ్చిన పందెపురాయుళ్లు
- పోలీసులకు సమాచారం ఇచ్చినా కన్నెత్తి చూడని వైనం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా కేంద్రంలో రెండు రోజులుగా పందెపు కోళ్లు కత్తులు దూస్తున్నాయి. బాపట్ల నుంచి పాండురంగపురం వెళ్లే రోడ్డులోని వైసీపీ నాయకుని జాతి పందెపు కోళ్ల పెంపకం కేంద్రంలో భారీ స్థాయిలో కోడిపందేలు జరిగటం పోలీసు పనితీరును ప్రశ్నిస్తుంది. కోడి పందేలు జరుగుతున్నాయని సమాచారం పోలీసులకు ఇచ్చినా పోలీసులు కనీసం కన్నెత్తి కూడా చూడటం ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పాండురంగపురంకు సమీపంలో ఉన్న గుడి వద్ద ఉన్న జాతి పందెపు కోడి పుంజుల పెంపకం కేంద్రంలో శుక్రవారం ఉదయం నుంచి భీమవరం, తూర్పు,పశ్చమ గోదావరి జిల్లాల నుంచి కార్లలో వచ్చి పందెలు వేస్తూ లక్షల్లో చేతులు మారుతున్నాయి. ఒకప్పుడు పందెం వేయాలంటే గ్రామ శివారుల్లో అడవుల్లోకి వెళ్లి కోడి పెందేలు వేసే వ్యక్తులు జిల్లా కేంద్రంలో అధిక సంఖ్యలో గుంపులుగా వాహనాల్లో వచ్చి పందెలు వేస్తున్నారు. జిల్లా కేంద్రంలో కోడి పందేలు వేస్తున్న పోలీసులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిఘా వ్యవస్థ నిద్ర పోవటం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. ఎక్కోడో గ్రామ శివారుల్లో చిన్న పందేలు వేసుకునే పందెపు రాయుళ్లను పట్టుకుని తీవ్ర ప్రచారం చేసుకునే పోలీసులు జిల్లా నడిబొడ్డున భారీ స్థాయిలో కోడి పందెం జరుగుతున్న ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. పోలీసులు స్పందించి కోడి పందేలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగాయి. శనివారం తెల్లవారు జామునుంచే భక్తుఉ శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం శివునికి ఇష్టమైన రోజు కావడంతో శివునికి దేవాలయాల్లో విశేష అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని దక్షిణ ముఖ శివాలయంగా పేరు గాంచిన శ్రీ కంచి కామాక్షీ సమేత బాలకోటేశ్వరస్వామి దేవస్థానంకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకుని టెంకాయలు సమర్పించారు. పాడి సంపద వృద్ధి చెందాలని కోరుకుంటూ తమ పాడి పశువులను దేవాలయానికి తీసుకువచ్చి ప్రదక్షణలు చేయించి చేదుకో కోటయ్య చేదుకో అంటూ శివనామస్మరణ గావించారు. అదే విదంగా అద్దేపల్లిలోని మద్దుల వారి శివాలయం, రథం సెంటరులోగల శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం, హేమ వితలేశ్వరస్వామి, వితలేశ్వరస్వామి దేవస్థానాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మండలంలోని వెల్లటూరులో వేంచేసి యున్న అతి పురాతనమైన దేవాలయం, అగస్త్య మహర్షిచే ప్రతిష్టించబడిన శ్రీ బాలత్రిపుర సుందరి సమేత అగస్తేశ్వరస్వామి దేవస్థానంలో ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సూక్త విధానంలో అమ్మవారికి కుంకుమ పూజలను వేద బ్రాహ్మణులు బి.సుందరశర్మ, కె.రాజేష్‌ల పర్య వేక్షణలో దేవాలయ కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు ఆధ్వర్యంలో మహా శివరాత్రి పూజా కార్యక్రమాలు జరిగాయి.

భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ :

మండలంలోని వెల్లటూరు వాపవీక్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజనేయులు ఆధ్వర్యంలో కోటిపల్లి శివాలయం వద్ద భక్తులకు పులిహోర ప్యాకెట్లను పంపిణి చేశారు. రీజియన్ ఛైర్మన్ సిహెచ్. రామ్మోహన్, డిస్ట్రిక్ సెక్రటరీ నంబూరు నాగభూషణరావు, నంబూరు తేజ. గోలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సూరేపల్లిలో కళ్యాణ మహోత్సవం :

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని సూరేపల్లి గ్రామంలో వేంచేసియన్న శ్రీ కేదారేశ్వర వాయిలింగం ఆలయం నందు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, తిరునాళ్ళు, ప్రభల ఊరేగింపును శనివారం కనులపండువగా నిర్వహించారు. వల్లూరు విశ్వేశ్వరబాబు గురుస్వామి ఆధ్వర్యంలో మేళ తాళాలు, కేరలతిరక్కం, కర్ణాటక వేదనాధం, వీరభద్ర నృత్యాలతో స్వామివార్ల ఊరేగింపును నిర్వహించారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని నిజాంపట్నం, గోకర్ణమఠం, కొత్తపాలెం గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓం నమఃశివాయ.. హరహర మహాదేవ.. శంభో శంకర.. అంటూ శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. ఈ సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు ఆయా శివాలయాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా శివాలయాల వద్ద ఉదయం నుంచి బిల్వార్చనలు, విశేష అభిషేకాలు, అర్చనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వేదమంత్రోచరణ మధ్య విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా శివాలయాలను రంగురంగు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ రాజేశ్వరరావు అన్ని ఏర్పాట్లను చేసి పర్యవేక్షించారు. నిజాంపట్నం, గోకర్ణమఠం శివాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిజాంపట్నం ఎస్ఐ ఎస్.రమేష్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. నిజాంపట్నం, గోకర్ణమఠం శివాలయాలను ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరినాథ్ బాబు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు.

చంద్రబాబును అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అనపర్తిలో నిన్న రాత్రి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకొని మీటింగ్ జరగకుండా ఆపినందుకు దుర్మార్గ చర్య అని హనుమంతునిపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో "సైకో పోవాలి సైకిల్ రావాలి" "పోలీసుల నిరంకుశ వైఖరి విడనాడాలి" డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడమని పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిరెడ్డి పిచ్చిరెడ్డి, మండల నాయకులు మురహరి నర్సయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కూడలి దశరథ,తాతిరెడ్డి వీరనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : నాయకులు, కార్యకర్తలు సమ స్వయంతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత కు కృషి చేయాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి అన్నారు. మండల కేంద్ర మైన తాళ్లూరులో మండల పార్టీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఉన్న సమస్యలను పార్టీ కార్యాలయంలో కూర్చొని పరిష్క రించుకోవడానికి ప్రయత్నించాలని ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు నడవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి మానం రమేష్ బాబు, కొప్రపాటి రామయ్య, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సూరిబాబు, ఎస్.కె కాసిం సైదా, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, నాగార్జున రెడ్డి, సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు హుస్సేన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పండగ పూటా తప్పని ఇబ్బందులు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : అధికారుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతుంది సెలవు అనేది లేకుండా ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు నిత్యం విధులు నిర్వహిస్తూనే ఉంటున్నారు. పండగ పూట కూడా అధికారులకు సెలవు లేకుండా పోవడంతో చాలామంది అధికారులు సిబ్బంది వారి బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ స్థితిలో పడ్డారు. ప్రభుత్వం ఉదయం 10 గంటల లోపు ముఖా హాజరు వేయాలి అనే నిబంధనలను కచ్చితంగా పెట్టినట్లుగానే ప్రతి ప్రభుత్వ అధికారి కూడా సాయంత్రం ఐదున్నర గంటల తర్వాత కార్యాలయాలలో ప్రభుత్వ పరమైన పనులు చేయకూడదని ప్రత్యేకమైన జీవో తీసుకురావాలని చాలామంది అధికారులు మనసుల్లో కోరుకుంటున్నారు అయితే బయటికి చెప్పుకో లేకపోతున్నారు. అయితే జిల్లా కార్యాలయంలో మాత్రం ఐదు గంటల తర్వాత వెళ్ళి పోతున్నారు మండల స్థాయిలో మాత్రం అధికార యంత్రాంగం అల్లడిపోతున్నారు.

భక్తులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర - సంతమాగులూరు : అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు వెళ్లే భక్తజనులకు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పుట్టవారిపాలెం జంక్షన్ వద్ద సర్పంచ్ గురుబ్రహ్మం యాదవ్ పులిహార దద్దోజనం మజ్జిగ పంపిణీ చేశారు. భక్తులకు అల్పాహారం అందించి సర్పంచ్ భక్తిభావాన్ని చాటుకున్నారు.

కోటప్పకొండకు తరలిన భక్తులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అనంతవరం యనమదల యద్దనపూడి, చిలుకూరువారిపాలెం వింజనంపాడు పోలూరు గన్నవరం పూనూరు గ్రామాలలో భక్తులు కోటప్పకొండకు తరలి వెళ్లారు. వేకుజాము నుంచి గ్రామాలల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడినవి ఆలయ అర్చకులు మహా శివునికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

చంద్రబాబును అడ్డుకోవటం వైసీపీ పతనానికి నిదర్శనం

విశాలాంధ్ర - యద్దనపూడి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అడ్డుకోవటం వైసీపీ పతనానికి నిదర్శనమని టీడీపీ మండలాధ్యక్షులు రంగయ్య చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలకు నిరసనగా మండలంలోని గన్నవరం గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అనపర్తిలో అడ్డుకున్నందుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి సైకో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక పర్యటనను అడ్డుకుంటున్నారని అన్నారు. పరిపాలన చేతకాక రాష్ట్ర సమస్యలను పక్కదారిన పట్టిస్తున్నారని, ఈ రాష్ట్రాన్ని కాపాడగల నాయకుడు ఒక్క చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిపాటి వేణుబాబు, సోమేపల్లి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యథావిధిగా 'స్పందన'

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన కార్యక్రమం సోమవారం యథావిధిగా కొనసాగుతుందని బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారిని కె.లక్ష్మీశివజ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు మొదలవుతుందని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

భక్తులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం అగ్రహారంలోని బదరి కేదారేశ్వర శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివుని దర్శించుకునేందుకు ఉదయం భక్తులు పోటెత్తారు. దేవాలయంకు వచ్చే భక్తులకు పానుగంటి హరినాధబాబు కుటుంబీకులు పులిహోర,శనగలు, ప్రసాదం, త్రాగునీరును పంపిణీ చేశారు.

స్వాములకు చద్ది అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర శివాలయంలో దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 39వ రోజుకు చేరుకొంది. శనివారం కుంచాల పిచ్చిరెడ్డి లక్ష్మీ ,కంచాల గోపి దివ్య దంపతులు అభిషేకాలు, పూజలలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు చద్ది అందించారు.

శివాలయాలు కిటకిట

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మహాశివరాత్రి సందర్భంగా పట్టణ ప్రాంతంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి రోజున వేకువ జామున లింగోద్భవ పూజలుకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకొంది. పురాణాల ప్రకారం త్రిమూర్తులలో ఒకరైన పరమేశ్వరునికి అత్యంత అభిష్టమైన వేడుక మహా శివరాత్రి రోజు వేకువ జామున లింగోద్భవ పూజలు చేస్తారు. శివ భక్తులు తెల్లవారుజామున ప్రతేక కార్యక్రమంను నిర్వహించడం ఆనవాయితీ. మహాశివ రాత్రి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు కోనా రఘుపతి,తేదేపా ఇంచార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ, వైసిపి నాయకులు గాదె వెంకటరెడ్డి, గాదె మధుసూదన రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్ని వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-శింగరాయకొండ : ఎస్సీ హాస్టల్‌లో వసతులు లేక చదువుకోవడానికి ఇబ్బంది పడు తున్న హాస్టల్ విద్యార్థినులతో శాసన సభ్యులు బాలవీరాంజనేయ స్వామి సమస్యలపై శనివారం చర్చించారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే స్వామికి విద్యార్థినులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను మీడియాద్వారా వివరాలు అన్ని తెలుసుకున్నానని విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ వరకు తీసుకెళ్ళానని, కలెక్టర్‌తో చర్చించానని విద్యార్థినులకు తెలిపారు. మీకు కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు జరుగుతాయని అధైర్యపడవద్దని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.